క్లుప్తంగా

ఏఎస్పీని కలిసిన పాడేరు ఎమ్మెల్యే



చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌ని కలిసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

చింతపల్లిరూరల్: చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం స్థానిక ఏఎస్పీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా ఆమె ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు ఆయనకు తెలిపారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి ఎంపీపీలు అనూషదేవి, బోయిన కుమారి, ఎం పీటీసీ ధారలక్ష్మి తదితరులున్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన రేపు

చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్(అనంతబాబు) చింతూరు మండలంలో సోమవారం పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి శనివారం తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక పాత ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొంటారని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు తప్పకు హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో–ఆర్డినేటర్ పి.సుందరిరాణి పర్యవేక్షించారు. అధ్యాపక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ అయోధ్య రాముని అక్షింతలు



స్టిక్కర్లు, అక్షింతలతో ప్రచారం చేస్తున్న భక్తులు

కొయ్యూరు: ప్రతీ ఇంటికి విధిగా పవిత్ర అయోధ్య రాముని అక్షింతలను అందజేయాలని వీహెచ్‌పీ ధర్మ ప్రచారకులు ఈర్లే మల్లిబాబు,కాకూరి వీర్రాజు కోరారు. కొండగోకిరి పంచాయతీ గుజ్జుమానుపాకలలో శనివారం నిర్వహించిన ఆదివాసీ అర్చక సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ నెల 22న అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట సందర్భంగా ఆరోజు సాయంత్రం దీపాలను వెలిగించాలని కోరారు. ప్రతీ ఇంటికి అయోధ్య రామాలయ పటాలను, అక్షింతలను అందజేయాలన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శారద ట్రస్ట్ 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సర్ని సురేష్, కార్యదర్శి మోహన్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. శారద ట్రస్ట్ ద్వారా గిరిజన ప్రాంతంలో చేస్తున్న సేవలు మరువలేనివని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సురేష్ అన్నారు.ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు ప్రసాద్, రమణ, శ్రీనివాస్, మోహన్, భూషణ్, శంకర్ రావు, కోటి, అనిల్, ఈశ్వర్, ఉపాధ్యాయులు మత్స్యరాజు, దోన్నో తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిటకే సేవలు

- అన్నదాతకు అండగా నిలుస్తున్న ఆర్‌బీకేలు
- సాగుపై సిబ్బంది సలహాలు, సూచనలు
- ఆనందంలో గిరిజన రైతులు

రాజవొమ్మంగి: నాడు టీడీపీ ప్రభుత్వంలో విత్తనాల కోసం రైతన్న రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవాడు...ప్రభుత్వం విత్తనాలు పంపిణీ చేయకపోవడంతో బయట మార్కెట్‌లో అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసి, ఆరుగాలం శ్రమించినా పంట చేతికందక చేసిన అప్పులు భారమై కుటుంబ పోషణ కష్టతరంగా ఉండేది.. పంటకు గిట్టుబాటు ఉండేది కాదు.. నాడు చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయాన్ని విస్మరించింది. దీంతో రైతులు పడిన కష్టాలు వర్ణనాతీతం.. సాగు కోసం నానా అవస్థలు పడేవారు... అదంతా గతం... జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్రంలో వ్యవసాయం పండగగా మారింది. బీడు భూములు ప్రస్తుతం సాగు భూములుగా పచ్చని పైరులతో కళకళలాడుతున్నాయి. సీజన్‌కు ముందుగానే సీఎం జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సాగు పెట్టుబడి సాయంతో పాటు విత్తనాలు అందిస్తుండడంతో అన్ని కాలాల్లో సాగు రైతన్న సాగు పనుల్లో నిమగ్నమయ్యాడు.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాలు అన్నదాతకు అండగా నిలుస్తున్నాయి. ఆర్‌బీకేల ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు అందజేయడంతో పాటు వ్యవసాయ యంత్రాలను క్లస్టర్ హైరింగ్ పద్ధతిలో అందజేస్తోంది. ఆర్‌బీకేలో ఏర్పాటుచేసిన కియోస్క్ యంత్రం ద్వారా అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలతో పాటు ఇతర సాగు సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ సేవల వల్ల రైతులు ఎంతగానో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మండలం: రాజవొమ్మంగి		
పంచాయతీలు	:	12
గ్రామాలు	:	93
రైతులు	:	15వేలు
సాగులో భూములు	:	30వేల ఎకరాలు
ప్రధాన పంటలు	:	వరి, పత్తి, పొగాకు
ఆర్‌బీకేలు	:	16
ఒక్కో ఆర్‌బీకే నిర్మాణానికి నిధులు	:	రూ.20లక్షలు
అన్ని భవనాల నిర్మాణం కోసం నిధులు	:	రూ.3.20కోట్లు

రాజవొమ్మంగి మండలంలో దాదాపు 50వేల మంది జనాభా వుంటే అందులో 15వేలకు పైగా పట్టా భూములు గల రైతులు ఉన్నారు. వీరు దాదాపు 30వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. చిన్న కమతాల రైతాంగం గతంలో విత్తనాలు, ఇతర వ్యవసాయ పనిముట్లు కావాలంటే పట్టణాలకు వెళ్లాల్సివచ్చేది. ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం గత నాలుగేళ్లుగా 90 శాతం సబ్సిడీపై రైతులకు అవసరమైన వరి విత్తనాలను సకాలంలో అందజేస్తోంది. తొలకరికి ముందే రైతు భరోసా సొమ్ములు వారి వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. నాట్లు పడింది మొదలు పంట పక్వానికి వచ్చే వరకు అవసరమైన ఎరువులు పొందేందుకు ఆర్బీకేల్లో కియోస్కిలను ఏర్పాటు చేసింది. బటన్ నొక్కి తమకు కావాల్సిన ఎరువులు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకొంటే రెండు రోజుల్లోనే వారికి మార్కెట్లు ధరకన్నా తక్కువకే ఆర్బీకే అందజేస్తోంది.

సేవలివీ

మండలంలో 19 పంచాయతీల పరిధిలో 16 సచివాలయ భవనాలను ఏర్పాటు చేయగా వాటిని అనుబంధంగా రూ. 3.20 కోట్ల అంచనా వ్యయంతో 16 రైతు భరోసా బిల్డింగ్‌లను కూడా మంజూరు చేసింది. కొన్ని నిర్మాణ దశలో వున్నప్పటికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనాల్లో ఆర్బీకేలు 7/24 పని చేస్తున్నాయి. ఈ ఏడాది తొలకరిలో ఆర్బీకేల ద్వారా 1200 క్వింటాళ్ల వరి వంగడాలను ప్రభుత్వం సకాలంలో అందజేసింది. తద్వారా రైతులు పండించిన 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసింది. ఈ–క్రాప్ బుకింగ్ ఆర్బీకేలలోని సిబ్బంది సకాలంలో పూర్తి చేశారు. ఆ తరువాత వారు పండించిన పంట ఎంత మేర దిగుబడి వచ్చిందీ కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట కోత ప్రయోగం చేసి చూపిస్తున్నారు. పంట నష్టం ఏర్పడితే పంట నష్టం కోసం ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తున్నారు. ఇక భూసార పరీక్షలు, నీటి యాజమాన్యం, సస్యరక్షణ సలహాలు, సూచనలు నేడు రైతన్నకు రైతు భరోసా కేంద్రం ద్వారానే లభిస్తున్నాయి. ఈ ఏడాది రైతుకు కావాల్సిన 10 క్వింటాళ్ళ పచ్చిరొట్ట (జీలుగ విత్తనాలు) విత్తనాలను, సుమారు 70 టన్నుల యూరియా, పొటాష్, డీఏపీ ఎరువులను ఆర్బీకేల ద్వారా అందజేసారు. మండలంలో ఇప్పటి వరకు రైతు సంఘాలకు మూడు కుప్పనూర్పు మిషీన్లను, ఒక ట్రాక్టర్‌ను ప్రభుత్వం రాయితీపై అందజేసింది.

- రాజవొమ్మంగి–1 ఆర్‌బీకే పరిధిలో 1500 ఎకరాలు సాగులో ఉన్నాయి. 600 మంది రైతులు ఉన్నారు.
- రాజవొమ్మంగి–2 పరిధిలో వెయ్యి ఎకరాలు ఉన్నాయి. 354 మంది రైతులు ఉన్నారు.
- జడ్డంగి ఆర్‌బీకే పరిధిలో 1500 ఎకరాలు ఉన్నాయి. 342 మంది రైతులు ఉన్నారు.



కల్లాం వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్న రైతులు



ఆర్‌బీకేలో ఎరువుల నిల్వలు



కియోస్క్ యంత్రంలో వివరాలు నమోదు

ఇది కదా అభివృద్ధి



అమీనాబాద్‌లోని రైతు భరోసా కేంద్రం

జగనన్నకు రుణపడి ఉంటాం



ప్రస్తుతం జగనన్న పాలనలో సాగు పెట్టుబడి సాయంతో పాటు ఎరువులు, విత్తనాలు సులువుగా అందుతున్నాయి. ఆర్‌బీకేల ద్వారా సేవలు అన్ని వేళల్లో అందుబాటులో ఉన్నాయి. సిబ్బంది పొలాలకు వచ్చి పంటల సాగుపై సూచనలు, సలహాలు అందజేస్తున్నారు. కల్లాలోకి వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మాలాంటి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జగనన్నకు రుణపడి ఉంటాం.

– పాపాని యేసుబాబు, రాజవొమ్మంగి

అన్ని వేళల్లో సేవలు



గతంలో మండలానికి ఒక వ్యవసాయధికారి ఉండేవారు. ప్రస్తుతం ప్రతి ఆర్‌బీకే పరిధిలోని ముగ్గురు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారు. వీఏఏల ద్వారా రైతుల సమస్యలు తెలుసుకుఓవడంతో పాటు ప్ర పథకాలను అవగాహన కల్పిస్తున్నారు. ఈ–క్రాప్ నమోదు, పంటకోత ప్రయోగం, వీఏఏలు ధాన్యం కొనుగోలులో నిమగ్నమయ్యారు. ఆర్‌బీకేల ద్వారా అన్ని వేళల్లో సమర్థవంతపమైన సేవలందుతుతున్నాయి.

– రమేష్‌నాయుడు, ఏవో, రాజవొమ్మంగి

పింఛన్ల పెంపు హర్షణీయం



దుంబ్రిగుడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బర్మన్‌గూడలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వృద్ధులు

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

దుంబ్రిగుడ: అవ్వ, తాతలకు పింఛన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం పెంచిన రూ.3వేల సొమ్మును అవ్వా, తాతలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అర్హులకు పింఛన్లు అందేవి కావన్నారు.

పింఛన్‌దారుడు చనిపోతేనే మరొకరికి పింఛన్ వచ్చే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేస్తున్నారని, ప్రతి నెల గ్రామ వలంటీరు ఇంటికొచ్చి పింఛన్లు అందజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, సర్పంచ్‌లు వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి సొర్రు, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, నాయకులు సింహాచలం, కృష్ణారావు, శాంతి,ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని బర్మన్‌గూడ, గూడ, కామయ్యపేట, మెరకచింత, మత్స్యపురం పంచాయతీల్లో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ప్రభుత్వం పింఛన్ సొమ్మును రూ.3వేలకు పెంచడంపై అవ్వా, తాతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, మండల పార్టీ అధ్యక్షుడు జి.కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, నాయకుడు కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ దురియా పుష్పలత

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని సచివాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దురియా పుష్పలత తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వలంటీర్ల మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన



అప్పలరాజుపేటలో ఈవీఎం యంత్రాల వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట, అమ్మిరేఖల, బడదనాంపల్లి, సూరంపాలెం, కొండపల్లి, శరభవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో శనివారం అధికారులు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, ఈవీఎం/ వీవీ ప్యాట్‌ల వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు యంత్రాల వినియోగంలో సందేహాలను నివృత్తి చేశారు. సూపరింటెండెంట్ శాంతకుమారి, బీఎల్‌వోలు రామదాసు, భూలక్ష్మి పాల్గొన్నారు.

ఏనుగురాయిలో గ్రామసభ



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

ముంచంగిపుట్టు: మండలంలోని ఏనుగురాయి పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ నరసింగరావు అధ్యక్షతన శనివారం గ్రామసభ జరిగింది. గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు వివరించారు.

స్థానిక సమస్యలపై వినతులు తీసుకున్నారు. సచివాలయంలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన వెటర్నరీ అసిస్టెంట్ వెంకటరాజుకు సర్పంచ్ నరసింగరావు, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, ప్రజాప్రతినిధులు సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి సింహాచలం, నేత దామోదరం, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు

మునగపాక : ధనుర్మాసం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మేలుకొలుపుల కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం గణపర్తిలో భక్తులు వేకువజామునే లేచి చన్నీటి స్నానమాచరించి గ్రామంలోని దేవాలయాలకు డప్పు వాయిద్యాల నడుమ భజనలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు.



మేలుకొలుపులో పాల్గొన్న భక్తులు



పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా తోడపెద్దు సంబరం

కోటవురట్ల : కె.వెంకటాపురంలో తోడపెద్దు సంబరం శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తగా తయారు చేసిన తోడపెద్దుకు ఆచారం ప్రకారం పసుపు, కుంకుమతో ఘనంగా పూజలు చేశారు. గ్రామంలో ఊరేగించి సంబరం చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కొయ్యూరు: మండల కేంద్రంలో శనివారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలపై వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం చింతపల్లి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యను తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర టీషర్టులను పంపిణీ చేశారు. గిరిజన యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీడీవో సీతయ్య పాల్గొన్నారు.



టీ షర్టులు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

నక్కపల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం కొండపై మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం కొండ దిగువన క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉత్సవమూర్తులు, ఆండాళ్లమ్మవారికి ఉపాలయాల్లోను నిత్యార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను రాజాధి రాజవాహనంలోను, గోదాదేవి అమ్మవారిని పెద్ద పల్లకిలో ఉంచి ఉపమాక మాడవీధుల్లో తిరువీధి సేవలు నిర్వహించారు. ఆండాళ్లమ్మవారి సన్నిధిలో తిరుప్పావై 22వపాశురం అంగన్ మాజల్తరసర్‌ను విన్నపం చేశారు. అనంతరం ప్రసాద వినియోగం తీర్థ గోష్టి నిర్వహించారు. డీఎల్‌పురం గ్రామానికి చెందిన భజన బృందం భజన గీతాలు ఆలపించారు.



స్వామివారిని తిరువీధి సేవలకు తీసుకెళ్తున్న భక్తులు

శ్రీరాముని అవతారంలో పాండురంగడు

పాయకరావుపేట : పట్టణంలో గల శ్రీ రాధారుక్మిణీ సహిత పాండురంగ స్వామి శ్రీరాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాస ఉత్సావాల్లో భాగంగా, దశావతారాలు భాగంగా రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు యి.కృష్ణస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

పాఠశాల భవనాన్ని నిర్మించాలి

కూనవరం: మండలంలోని కొండాయిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో నూతన భవనం నిర్మించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ప్రస్తుత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, పిల్లలను పంపాలంటే భయంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు అటువైపు వెళ్తున్న ఎటపాక సీఐ రామారావుకు స్థానికులు సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మీనారాయణ ద్వారా విషయం తెలుసుకున్న సీఐ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారకో విరమించారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల సంబరం

బుచ్చెయ్యపేట: పోలేపల్లిలో గౌరీపరమేశ్వరుల పండగ శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా ఏటా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి గౌరీపరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇటీవల కాలంలో పండగలు లేకపోవడంతో చుట్టు పక్కల బుచ్చెయ్యపేట, దిబ్బిడి, ఐయితంపూడి, కందిపూడి, నేతవానిపాలెం తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కోలాహలం నెలకొంది. ఎక్కడ చూసినా జనసందోహం కనిపించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం పలువురిని ఆకట్టుకుంది. ఈ పందెంలో విజేతలకు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు. పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వల్లభ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు

రాంబిల్లి: దిమిలి గ్రామంలో శనివారం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వల్లభ నారాయణ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీదేవి, భూదేవి సమేత వల్లభ నారాయణస్వామి వార్లకు నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

వై.రామవరం: మండల కేంద్రంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ముందుగా రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, దేవరమండుగులు గ్రామ సచివాలయం, ఆర్‌బీకే నూతన భవనాలను, చవిటిదిబ్బలు గ్రామ సచివాలయ నూతన భవనాన్ని, పి.యర్రగొండ ఆర్‌బీకే, సచివాలయం, వై.రామవరం ఆర్‌బీకే సచివాలయం, పనలపాలెం సచివాలయం, ఆర్‌బీకే నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగుపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారన్నారు. దీంతో శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి చెందాయన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తోందన్నారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు ముత్యాల నూకరాజు, బచ్చలి చిన్నమ్ములు, రాజేశ్వరి, బాలురెడ్డి, నరసింహమూర్తి, నాయకులు కరణం కనకరాజు, త్రిమూర్తులు, మండల కన్వీనర్ అప్పారావు, ఎం.నారాయణరావు, మండల అధికారులు, సచివాలయాల సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



దేవరమడుగులులో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

సమస్యలు పరిష్కరించాలి

అనంతగిరి: జీనబాడు పంచాయతీ పెదగంగవరం రైతులు తమకు న్యాయం చేయాలని శనివారం విన్నమించారు. శ్రీరామ రైతు సంక్షేమ సంఘం నేత వెంకటరమణ మాట్లాడుతూ దశాబ్దాలుగా భూములు సాగుచేస్తున్నామని, 1/70యాక్ట్ కారణంగా ఇబ్బందులు తలెత్తాయని, సమస్య ను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.